




10న స్క్రీనింగ్ టెస్ట్

నెల్లూరు :రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఎస్సి,ఎస్టి విద్యార్థులకు డిఎస్సి శిక్షణ కోసం ఈనెల 10న జరిగే స్క్రీనింగ్ టెస్ట్‌కు చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి జె ఉదయభాస్కర్ రావు సంబంధిత అధికారులను కోరారు. బుధవారం డిఎస్సి శిక్షణార్థులైన ఎస్సి, ఎస్టి విద్యార్థులకు రెసిడెన్షియల్ విధానంలో ఉచిత శిక్షణ కోసం స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహణ కోసం సమన్వయ కమిటీ సమావేశం డి ఆర్ ఓ ఛాంబర్ లో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 10న ఉదయం 10:30 గంటల నుండి 1:30 వరకు ఆన్లైన్ విధానంలో నెల్లూరు, కావలి, కందుకూరు సెంటర్లలో పరీక్షలు జరుగుతాయన్నారు. మొత్తం 499 మంది విద్యార్థులు పరీక్ష కు హాజరవ ్తారన్నారు.హెల్ప్ డెస్క్ నెంబర్ 95816 30003 నెంబర్లకు సంప్రదించాలన్నారు. సోషల్ వెల్ఫేర్ డిడి శ్రీనివాసులు, ఐ టి డి ఎ పిఓ పరిమళ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి పెంచలయ్య, ఇంజనీరింగ్ కాలేజీ ప్రతినిధులు హాజరయ్యారు.



సీనియర్ అధ్యాపకులకు అన్యాయం..!

గత పాలకుల అడ్డగోలు నిర్ణయం - 'లోకేష్' న్యాయం చేసేనా ..

వైసిపి ప్రభుత్వంలో అడ్డగోలు నిర్ణయాలతో అనేక గ్రూపులు తీవ్రంగా నష్టపోయాయి. అయిన వారికి ఆకుల్లో ..కాని వారికి కంచాల్లో అన్నట్లు వారి వ్యవహార శైలీ నడిచింది. ప్రభుత్వ పెద్దలు చెప్పిందే తడువుగా నిబంధనలను పక్కనపెట్టి అప్పటి అధికారులు గుడ్డిగా వ్యవహరించారనే విమర్శలున్నాయి. ఇలాంటి అనాలోచిత నిర్ణయంతో ప్రిన్సిపల్ కావాల్సిన అధ్యాపకులు కొందరికి తీవ్ర అన్యాయం జరిగినట్లు తెలిసింది. 2024 మార్చి 15న అప్పటి వైసిపి ప్రభుత్వం చర్యల వల్ల అనేక మంది అధ్యాపకులు ప్రమోషన్లకు నోచుకోలేదు. ప్రస్తుత ప్రభుత్వమైనా తమ గోడు వింటుందని ఆశగా ఎదురుచూస్తున్నారు. మంత్రి నారా లోకేష్ ఎలా స్పందిస్తారో చూడాలి.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్రంలో ఇంటర్‌మెంట్ బోర్డు 1967లో ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఆశాఖ నియమ నింధనలు నిర్దేంచుకుని అమలు చేస్తున్నారు. సాధారణంగా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో ప్రిన్సిపల్‌గా ఉద్యోగోన్నత సాధించడానికి కొన్ని పద్ధతులు న్నాయి. 1998, 2001,2002లో పనిచేసిన స్కూల్ అసిస్టెంట్‌కు కామన్ సీనియారిటీ ప్రకారం (డిపిసి)ద్వారా లెక్చలర్స్‌గా ప్రమోషన్ ఇచ్చారు. 2001-2018 జూనియర్ లెక్చలర్స్‌ను జోనల్ ఇంటిగ్రేటెడ్ సీనియర్ ప్రకారం ప్రిన్సిపల్‌గా డిగ్రీ కాలేజ్ లెక్చలర్‌గా ప్రమోషన్ ఇచ్చారు. డిపిసి పద్ధతి ద్వార జూనియర్ లెక్చలర్స్ ప్రిన్సిపల్స్, ఆర్ఐఓ, డివిఇఓ, డిఐఇఓ, ఆర్‌జెడిలు వివిధ హోదాల్లో పనిచేస్తున్నారు. ప్రభుత్వం జిఓ నెంబర్ 302ను ఎప్పుడో ఇచ్చింది. అది అమలు జరిగింది. దీనిపై ఎలాంటి అభ్యంతరాలు లేవు. 2024 మార్చిలో అప్పటి వైసిపి ప్రభుత్వం అడ్డగోలుగా ఒక జిఓ తీసుకొచ్చింది. అప్పటి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అదేశాలతో పిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ఈ విధానాలకు తూట్లు పొడిచినట్లు తెలుస్తోంది. 25 సంవత్సరాలు జూనియర్ లెక్చలర్‌గా పనిచేస్తూ, ప్రిన్సిపల్‌గా ప్రమోషన్ వస్తుందని ఆశపడ్డవారికి నిరాశే మిగిలింది. రాష్ట్రంలో 210 మంది డిపిసి జూనియర్ లెక్చలర్లకు ప్రిన్సిపల్‌గా ప్రమోషన్ రావాల్సి ఉంది. 2024 ఎన్నికలకు నోటిఫికేషన్‌కు ముందు ఎపిపిఎస్ ద్వార నేరుగా (డిఆర్) వచ్చిన వారికి ప్రమోషన్లు కలిల్పించారు. కొందరు ఆఘమేఘాలపై బాధ్యతలు తీసుకున్నారు. జూనియర్ లెక్చలర్లు హైకోర్టును ఆశ్రయించడంతో ఉత్తర్వులపై స్టే ఇచ్చారు. అప్పటి నుంచి డిఆర్ ద్వార వచ్చిన వారు బాధ్యతలు తీసుకోలేదు. ఇప్పటికే 25 సంవత్సరాలు పూర్తి చేసుకొని, ఉద్యోగ విరమణలకు దగ్గరవుతోన్న జూనియర్ లెక్చలర్లు తమకు ప్రిన్సిపల్‌గా ప్రమోషన్ వస్తుందా ? రాదా ? తాము లెక్చలర్‌గానే మిగిలిపోవాల్సిందేనా ? అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం లోతమకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఈ ప్రభుత్వమైనా న్యాయం చేయాలని కోరుతున్నారు.



ప్రభుత్వ కళాశాల

నారా లోకేష్‌తోనైనా న్యాయం జరిగేనా..!

వైసిపి ప్రభుత్వంలో జరిగిన అడ్డగోలు నిర్ణయాలు, అవినీతి, అక్రమాలు, అధికారుల వైఖరిపై ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తనదైన రీతిలో స్పందిస్తున్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను అధ్యయనం చేయడం, నిజంగా తప్పు జరిగుంటే పరిష్కార మార్గాలు చూపుతున్నారు. విద్యాశాఖలో అనేక ప్రక్షాళనలు తీసుకొస్తున్నారని తెలుస్తోంది. ఇప్పటికే ఈ విషయమై నారా లోకేష్‌ను జూనియర్ లెక్చలర్లు పలుమార్లు కలిసి చెప్పినట్లు తెలిసింది. ఇప్పుడైనా తమ న్యాయమైన సమస్యను పరిష్కరించాలని, అందుకు ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని కోరుతున్నారు. ఏం జరుగు తుందో చూడాలి. విద్యార్థులకు విద్యాబుద్దులు చెప్పే అధ్యాపకులు తమకు న్యాయం చేయాలంటూ ప్రాధేయ పడు తున్నారు. ఏం జరుగుతుందో చూడాలి.

పదో తరగతి విద్యార్థి

అనుమానాదస్పద స్థితిలో మృతి

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు రూరల్ ధనలక్ష్మీపురం ప్రాంతంలోని విబిఆర్ ప్రయివేట్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న దువ్వూరు ప్రణీత్ అనే విద్యార్థి హాస్టల్ గదిలో అనుమానాస్పద రీతిలో మృతి చెందాడు. బుధవారం చోటు చేసుకున్న ఈ ఘటన కాస్తా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆర్ఆర్ కాలనీకి చెందిన దువ్వూరు ప్రణీత్ అనే విద్యార్థి హాస్టల్ గదిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు స్కూల్ సిబ్బంది తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. సమాచారం తెలుసుకున్న విద్యార్థి తల్లిదండ్రులు హుటాహుటిన పాఠశాలకు సంబంధించిన హాస్టల్ వద్దకు చేరుకున్నారు. కొడుకు మృత దేహాన్ని చూసిన తల్లిదండ్రులు బోరున కన్నీటి పర్యం అయ్యారు. స్కూల్ ఎదుట తల్లిదండ్రులు బంధువులు ఆందోళనకు దిగారు. సమాచారం తెలుసుకున్న పలు విద్యార్థి సంఘాలు సైతం పాఠశాల వద్దకు చేరుకొని చనిపోయిన విద్యార్థి కుటుంబ సభ్యులకు మద్దతుగా నినాదాలు చేస్తు ఆందోళన చేపట్టారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని ప్రాథమిక విచారణ చేపట్టారు. అనంతరం పోలీసులు మీడియాతో మాట్లాడుతూ విద్యార్థి చదవలేననే బాధతోనే ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లిదండ్రులకు లెటర్ రాసిపెట్టి పదో తరగతి విద్యార్థి ప్రణీత్ ఆత్మహత్య చేసుకున్నాడని రూరల్ సిఐ వేణు వివరాలు వెల్లడించారు. తల్లిదండ్రులు మరణం పై అనుమానాలు ఉన్నాయని వ్యక్తం చేశారు.


విలపిస్తున్న తల్లిదండ్రులు

సమగ్ర విచారణ చేపట్టాలి : ఎస్ఎఫ్ఐ


ధనలక్ష్మీపురం స్థానిక వి.బి.ఆర్ పాఠశాలలో పదో తరగతి చదువుకునే విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మతి చెందటం బాధాకరమని, జిల్లా అధికార యంత్రాంగం ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని, పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. విద్యార్థి మృతి చెందిన సమాచారం తెలుసుకున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ వి.బి.ఆర్ పాఠశాల వద్దకు చేరుకోని ఆందోళన చేపట్టింది. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వెన్ను నరేంద్ర మాట్లాడుతూ మతి చెందినటువంటి విద్యార్థి యొక్క తల్లితండ్రులతో మాట్లాడగా తమ బిడ్డ మానసిక ఇబ్బందులతో ఏమీ లేదని వారు కన్నీరుమన్నీరయ్యారు. విద్యార్థి మృతి చెందిన ఘటనపై పలు అనుమానాలు ఉన్నాయని,ఈ ఘటన జరిగిన వెంటనే కనీసం విద్యార్థి తల్లిదండ్రులకు తెలియజేయకుండా విద్యార్థిని స్కూలు యాజమాన్యమే ఆస్పత్రికి తీసుకెళ్లి అంతా ముగిసిపోయిన అనంతరం తల్లిదండ్రులకి సమాచారం ఇవ్వడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ చేపట్టి కారకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఎస్ఎఫ్ఐ నగర్ కార్యదర్శి డి చరణ్ నగర నాయకులు పవన్,రంజిత్,విక్రం,సంతోష్,విష్ణు, ప్రకాష్ ఉన్నారు.


నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

టిటిడి బోర్డు సభ్యులుగా 'వేమిరెడ్డి' ప్రమాణం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్‌గా కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడుతో కలిసి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తోడు రాగ దేవాలయంలో ఆమె ప్రమాణం చేశారు. కుటుంబ సభ్యులు కుమారుడు, కుమార్తె అర్జున్‌రెడ్డి, నీలిమారెడ్డికలిసి దర్శనం చేసుకున్నారు. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, ఘనంగా సత్కరించారు. అఖండ దీపం వద్ద టెంకాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనం అయ్యేలా చూస్తానని, తనకు మళ్లీ అవకాశం కల్పించిన సిఎం చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆమె వెంట నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, చైతన్య కృష్ణ, సూరా శ్రీనివాసులురెడ్డి, చెంచుకిషోర్, జెట్టి రాజగోపాల్‌రెడ్డి, మధన్‌రెడ్డి పాల్గొన్నారు.


శ్రీవారి ఆలయం వెలుపల వేమిరెడ్డి దంపతులు

అడవిరాజుపాలెంలో జ్వరాలు

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ :గుడ్లూరు మండలం అడవి రాజుపాలెయంఎ ఇటీవల కురిసిన వర్షాల ప్రభావంగా మురుగునీరు నిలిచి దోమలు వ్యాప్తి చెంది విష జ్వరాలు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో విష జ్వరాలతో అడవి రాజుపాలెం గ్రామంలో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గ్రామంలో శానిటైజర్ చేయాలని, రోడ్డుపై నిలిచిన మురుగును తొలగించాలని, మెడికల్ క్యాంపులు నిర్వహించి ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరచాలని గ్రామస్తులు కోరుతున్నారు. తక్షణమే గ్రామంలో మెడికల్ క్యాంప్ నిర్వహించాలని ఆ గ్రామానికి చెందిన కొలకలూరి ఆమోస్ అఖిల గుంట సాయి అధికారులకు విజ్ఞప్తి చేశారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు

అన్న క్యాంటీన్‌కు గత రెండు నెలల నుంచి ఎంయల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో విరాళాలు అందజేస్తున్నారు.ఈ నేపథ్యంలో బుధవారం కందుకూరు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ అనూషకు మొగిలిచర్ల దత్తాత్రేయ స్వామి మందిరం ధర్మకర్త పవని నాగేంద్ర ప్రసాద్, భార్య జయలక్ష్మి రూ. 10 వేలు అందజేశారు. వీరు గత నెలలో అన్న క్యాంటీన్ రూ. 7 వేలు అందజేశారు.

విషాదంలో 'బద్దిపూడి'

సర్పంచ్ అనిల్‌రెడ్డి అకాల మరణంపై గ్రామస్తుల విచారం

ప్రజాశక్తి - ఉలవపాడు : మండలంలోని బద్దిపూడి సర్పంచ్ కూనం అనిల్ రెడ్డి(42) ఇటీవల అనారోగ్యం కారణంగా అకాల మరణం చెందారు. దీంతో ఆ గ్రామంలో పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు. అనిల్‌రెడ్డి కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు శోకసంద్రంలో మునిగిపోయారు. అనిల్‌రెడ్డి గ్రామంలోనే ఉంటూ ఊరి కోసం తన తండ్రి అడుగు జాడల్లోనే ఎన్నో సేవా కార్యక్రమలు చేపట్టారు. గ్రామ సర్పంచ్‌గా ఎంతో ఎత్తుకు ఎదిగిన అయన తన తండ్రి వర్ధంతి సమ యంలో పేద ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్యులతో వైద్యసేవలు అందించారు. వస్త్ర దానం, అన్నదానం వంటి సేవా కార్యక్ర మాలు నిర్వహించారు. సోదరుడు మృతితో తీవ్ర ఆవేదనలో ఉన్న కూనం రాఘవరెడ్డిని పలువురు పరామర్శించారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.


అనిల్‌రెడ్డి (ఫైల్)

ఎంఎల్ఎ 'ఇంటూరి'ని కలిసిన

గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో బుధవారం కందుకూరు పట్టణానికి చెందిన గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావుని మర్యాదపూర్వంగా కలిశారు. అసోసియేషన్ సభ్యులు పట్టణంలో భద్రత దృష్ట్యా నూతనంగా ఏర్పాటు చేస్తున్న సి.సి కెమెరాలు ఏర్పాటు కోసం రూ. 3 లక్షల చెక్కును ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావుకి అందజేశారు. కందు కూరు సబ్ డివిజనల్ అధికారి పి. బాలసుబ్రమణ్యం , కందుకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



వ్యాధుల నివారణపై సమీక్ష

ప్రజాశక్తి -గుడ్లూరు : అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ ఖాదర్ వలీ మండల పిహెచ్‌సిని సందర్శించారు. ఆశా డే సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ మారు తీరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. కుష్టు వ్యాధి నిర్మూలనకు మండల పరిధిలో జరుగుతున్న చర్యలపై సమీక్షించారు. అదేవిధంగా టిబి వ్యాధి నిర్ధారణ పరీక్షలు కోసం గళ్ల పరీక్షలను చేయాలన్నారు. ఆశా కార్యకర్తలకు పలు సూచనలు చేశారు.



ఇళ్ల స్థలాలిచ్చే వరకూ పోరాటం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు తమ పోరాటం ఆగదని వ్య.కాసం. అధ్యక్ష కార్యదర్శులు జొన్నలగడ్డ వెంకమరాజు, మంగళం పుల్లయ్యలు స్పష్టం చేశారు. మండలంలోని పాపిరెడ్డిపాలెం మిగులు భూముల్లో నిరు పేదలు వేసుకొన్న గుడిసెలను బుధవారం పోలీసులు తొలగించారు. పేదలకు మద్దతుగా నిలిచిన సిపిఎం నాయకులు, మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య, బండి శౌరి, మారుబోయిన రాజా, వేగూరు వెంకయ్య, పచ్చ మధు తదితరులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పుల్లయ్య, వెంకమరాజులు మాట్లాడుతూ ఏళ్ల తరబడి నిరుపేదలు ఇళ్ల స్థలాల కోసం అధికారులు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు ఇచ్చినా స్పందన లేకపోవడం విచారకరం అన్నారు. ఈ నేపథ్యంలో పేదలకు అండగా సిపిఎం పోరాటం నిర్వహిస్తోందని తెలిపారు. కోర్టు కేసు పేరుతో అధికారులు ఇళ్ల పట్టాలు ఇవ్వకుం డా కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ నేపథ్యంలో పేద ల పక్షాన సిపిఎం నిలబడిందని చెప్పారు. పేదలతో కలిసి సిపిఎం నా యకులు తక్షణం ఈ భూమిని పేదలకు పంచాలంటూ డిమాండ్ చేశారు. పేదలపై ప్రభుత్వం, అధికార యంత్రాంగం ఈ రకంగా వ్యవహరిం చడం సిగ్గు చేటన్నారు. సంవత్సరాలుగా కోర్టుల పేరుతో కాలక్షేపం చేయడం దారుణం అన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేంత వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని స్పష్టం చేశారు. అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గుడిసెలు వేసుకొన్న ప్రాంతానికి తహశీల్దార్, సిఐ, ఎస్ఐలు, పోలీసులు చేరుకున్నారు. పేదలు, సిపిఎం నాయకులతో మాట్లాడారు. స్థలం వివాదం కోర్టులో ఉందన్నారు. ఈ సమస్య పరిష్కారం కాగానే ఇళ్ల స్థలాలను ఇస్తామని చెప్పారు. కోర్టు పేరుతో ఇంకెంత కాలం తమను మోసం చేస్తారంటూ పేదలు అధికారులను నిలదీశారు. ఈ నేపథ్యంలో సిపిఎం నాయకులకు, పోలీసులకు మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. దాంతో ఒకింత ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సిపిఎం నాయకులను అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్ కు తరలించారు.వెంటనే స్టేషన్ బెయిల్‌పై విడుదల చేశారు. కార్యక్రమంలో కాల్తిరెడ్డి రమణమ్మ, కొండయ్య, రాధయ్య, పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న నాయకులు

ఇసుక తవ్వకాలను అడ్డుకున్న ప్రజలు

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు నియోజకవర్గంలో నిబంధనలకు వ్యతిరేకంగా సాగుతున్న ఇసుక తవ్వకాలను ప్రజలు అడ్డుకోవడం ప్రారంభించారు. ఉలవపాడు మండలంలోని కరేడు ఆనకట్ట వ్యవస్థ వద్ద మన్నేరులో సాగుతున్న ఇసుక తవ్వకాలను పక్కనే ఉన్న చినిగేవారిపాలెం గ్రామస్తులు కొందరు బుధవారం అడ్డుకున్నారు. ఆత్మకూరు గ్రామ పంచాయతీ లో చినిగేవారిపాలెం ఉంది. చినిగేవారిపాలెం పక్కనే కరేడు అనకట్ట వ్యవస్థ ఉంది. మీరు ఇష్టానుసారం ఇసుక తవ్వకాలు సాగిస్తే మా గ్రామాలలో భూగర్భ జలాలు అడుగంటి పోతాయి అంటూ గ్రామస్తులు మన్నేరులో ఇసుక తవ్వకాలను నిలిపివేయించారు. మన్నేరులో సోమవారం నుంచి ఇసుక తవ్వకాలు సాగుతున్న విషయం తెలిసిందే. మంగళగిరి ప్రాంతానికి చెందిన ఓ కాంట్రాక్టర్ టెండర్ల ద్వారా ఆనకట్ట వద్ద ఇసుక తవ్వకాల పనిని చేజిక్కించుకున్నాడని తెలిసింది.యథాప్రకారం కాంట్రాక్టర్ బుధవారం జెసిబి యంత్రాలతోనే ఇసుక తవ్వకాలు ప్రారంభించాడు. నీరు ఊరుతున్నప్పటికీ గుంటలు పెట్టి ఇసుక తవ్వారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం నీరు ఊరేంతలోతుగా ఇసుక తవ్వకాల్లో సాగించగోడదు. జలవనరులల్లో ఇసుక తవ్వకాలకు యంత్రాలను కూడా వినియోగించకూడదు. గ్రామ సచివాలయాల సిబ్బంది కళ్ళ ఎదుటే కాంట్రాక్టర్ ఈ అక్రమాలను కొనసాగించారు. ఇసుక తవ్వకాలను పర్యవేక్షించడానికి ఉలవపాడు తహశీల్దార్ రోజుకు ఇద్దరు వంతున గ్రామ సచివాలయాల సిబ్బందిని అక్కడ నియమించారు. సచివాలయాల సిబ్బంది అక్రమాలను చూస్తూ ఊరుకున్నారే తప్ప అడ్డుకునే ప్రయత్నాలు చేయలేదు.



గుడ్లూరులో విఓఎల ధర్నా

ప్రజాశక్తి-గుడ్లూరు

డ్వాక్రా పొదుపు సంఘాల నిర్వహణపై పనిచేస్తున్న విఓఎలను రెండు నెలలు కిందట అక్రమంగా తొలగించారని, వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని గుడ్లూరు కు చెందిన పలువురు విఓఎలు గుడ్లూరు వెలుగు కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా చేపట్టారు. మండలంలో పనిచేస్తున్న 34 మంది విఓఎలను అక్రమంగా విధుల్లో నుంచి తొలగించి కొత్తవారిని నియమించడంపై గుడ్లూరు కు చెందిన కొందరు విఓఎలు హైకోర్టును ఆశ్రయించారు .దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. దానికి సంబంధించిన జీవో కాపీని కందుకూరు సబ్ కలెక్టర్‌ను బుధవారం మధ్యాహ్నం కలిసి వినతి పత్రం అందజేశారు. స్పందించిన సబ్ కలెక్టర్ ఎంపిడిఓ, వెలుగు కార్యాలయాలకు చెందిన అధికారులకు ఫోన్ చేసి విధుల్లో నుంచి తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించారు.దీంతో గుడ్లూరు వెలుగు కార్యాలయం దగ్గరకు చేరుకున్న విఓఎలు ఎపిఎంను కలిసి వినతిపత్రం అందజేశారు. సునీత, జ్యోతి ,సుభాషిణి, నాగ పుష్ప ,మల్లికా పాల్గొన్నారు.


ధర్నా చేస్తున్న విఓఎలు

పలుచోట్ల 'పొలం పిలుస్తోంది'..

ప్రజాశక్తి-కందుకూరు

మండలంలోని దొండపాడు, ఆనందపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. రాము మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయ శాఖ ద్వారా 25 శాతం రాయితీతో రైతు సేవా కేంద్రాల్లో శనగ విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తప్పనిసరిగా ట్రైకోడెర్మ విరిడి పౌడర్ తో విత్తన శుద్ధి చేసుకొని విత్తుకోవాలి అని సూచించారు. కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ అధికారి షేక్ మా భాష, పాలూరు దొండపాడు గ్రామ వ్యవసాయ సహాయకులు సి హెచ్.బ్రహ్మయ్య, జూనియర్ పశు వైద్య అధికారి షేక్.వెంకటేశ్వరు ఉన్నారు.

ప్రజాశక్తి -ఉలవపాడు :పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారుల సమన్వంతో భీమవరం రైతు భరోసా కేంద్రం వద్ద బుధవారం రైతులకు శిక్షణ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కెవికె ప్రధాన సీనియర్ శాస్త్రవేత్త జి. ప్రసాద్ పాల్గొని మాటాడారు. ఉలవపాడు లో ప్రధాన పంటలు అయినా మామిడి,వరి పంటల గురించి ఆయన మాట్లాడారు. పువ్వు మొగ్గ దశ నుంచి పిందేదశ, కాయ దశ వరకు తీసుకోవాల్సిన చర్యలు గురించి రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఉలవపాడు మామిడి కి జి ఎల్ ట్యాగ్ గుర్తింపునకు రైతులు దరఖాస్తు చేసు కోవాలని సూచించారు. కె వి కే శాస్త్రవేత్త ఐ. వెంకటేష్ మాట్లాడారు. మండల వ్యవసాయ అధికారిని తిరుమల జ్యోతి, మండల ఉద్యాన శాఖ అధికారి బి. జ్యోతి, సిబ్బంది వెంకట్రావు, శ్రీ చరిత రైతులు తదితరులు పాల్గొన్నారు.



కందుకూరులో..


ఉలవపాడులో..

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్

గుడ్లూరు మండలంలో బుధవారం సాలిపేట, మోచెర్ల రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. వరి నారుమళ్ లో పోషకాల యజమాన్యం గురించి వివరించారు. గ్రామ సర్పంచులు, నాయకులు గ్రామ వ్యవసాయ సహాయకులు షారుక్ ఖాన్, గ్రామ ఉద్యాన సహాయకురాలు ఝాన్సి తదితరులు పాల్గొన్నారు.

'ఆశా' వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

18న కలెక్టరేట్ ఎదుట ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు :రాష్ట్ర ప్రభుత్వంఎపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రతినిధి వర్గంతో ఈ ఏడాది ఫిబ్రవరి 9వ తేదిన నిర్వహించిన చర్చల్లో కుదిరిన ఒప్పందాల జిఓలు, సర్క్యులర్స్‌ను విడుదల చేయాలని కోరుతూ ఈ నెల 18న కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహిస్తున్నట్లు ఆ యూనియన్ జిల్లా కమిటీ నాయకులు డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టరు ఎం.పెంచలయ్యకు వినతిపత్రం అందజేశారు. బుధవారం ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ ఆధ్వర్యంలో పలువురు ఆశాలు కలిపి తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు న్యాయమైన సమస్యల పరిష్కారానికి కుటుంబ సంక్షేమ శాఖ అధికారులు నాయకుల చర్చల్లో కుదిరిన ఒప్పందాలకు సంబంధించిన జీవోలు విడుదల చేయాలన్నారు. చర్చలు జరిగి 9 నెలలు పూర్తి కావస్తున్నా అమలుకు నోచుకోకపోవడం దారుణమన్నారు. ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె.విజయలక్ష్మి, పలువురు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సాలిపేట బిసి కాలనీ నిర్వాసితులకు

నష్టపరిహారం అందజేయాలి

ప్రజాశక్తి-కందుకూరు

రామాయపట్నం పోర్టు పరిధిలోని సాలిపేట బీసీ కాలనీ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని బుధవారం కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీ పూజకి నిర్వాసితులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ పోర్టు ప్రారంభంలో తమ గ్రామాన్ని సర్వే చేసి ఇంటి నెంబర్లు ఇచ్చారన్నారు. తమ పంచాయతీలోని కర్లపాలెం, సాలిపేట ఎస్‌టిలకు ప్యాకేజీ అందజేశారు. తమకు మాత్రం ప్యాకేజీ ఇవ్వలేదు. పరిశ్రమల కోసం భూములు తీసుకున్నారన్నారు. రైల్వే ట్రాక్ కోసం మా భూములు తీసుకున్నారు. ట్రాక్ వల్ల 60 ఎకరాలు తమ పంట భూములు పాడైపోయా యన్నారు. ఈ నేపథ్యంలో తమను ఆదుకోవాలని కోరారు. సబ్ కలెక్టర్‌ణు కలిసినవారిలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా నాయకులు జి వి కుమారు, సాలిపేట గ్రామస్తులు, అట్లా కోటయ్య, శ్రీరామ్ మూర్తి, కే వాసుదేవరావు, ఎస్ కష్ణ, చల్లా వేముల స్వామి, బండారు రామారావు, నరేంద్ర, కొక్కిలిగడ్డ సుబ్రహ్మణ్యం ఉన్నారు.


సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

'ఆదాల'తో 'మానుగుంట' భేటి

ప్రజాశక్తి- కందుకూరు

నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైసిపి పరిశీలకులు, మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డిని బుధవారం సాయంత్రం కందుకూరు మాజీ ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరులోని ఆదాల క్యాంపు కార్యాలయంలో ఇద్దరు నేతలు పలు అంశాలపై చర్చించారు.




స్కానింగ్ కేంద్రాలలో తనిఖీ చేస్తున్న దృశ్యం

స్కానింగ్ కేంద్రాలలో తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు

లింగ నిర్ధారణ నిషేధ చట్టం అమలులో భాగంగా జిల్లా ప్రోగ్రాం మేనేజ్మెంట్ అధికారి ఆధ్వర్యంలో జిల్లా మాస్ మీడియా అధికారి, సిబ్బంది నగరంలోని పలు స్కానింగ్ కేంద్రాలను తనిఖీలు నిర్వహించారు. బుధవారం జిల్లా ప్రోగ్రామ్ మేనేజ్‌మెంట్ అధికారి డాక్టరు ఎం.రమేష్, జిల్లా మాస్ మీడియా అధికారి కె. కనకరత్నం ప్రైమ్ చిల్డ్రన్ హాస్పిటల్, జి కె స్పెషాలిటీ హాస్పిటల్ , గాయత్రి స్కాన్ సెంటర్, శ్రీ సాయి చేతన హాస్పిటల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, క్షయ నివారణాధికారి డాక్టరు షేక్ ఖాదర్‌వలి ఆధ్వర్యంలో జయభారత్ ఆసుపత్రి, శ్రీ సాయికిరణ్ మెటెర్నిటీ అండ్ ఫెర్టిలిటీ ఆసుపత్రి, దీప్తి ఫెర్టిలిటీ సెంటర్, షైన్ హాస్పిటల్ , యు. వి రోహిణి గైనిక్ ఇన్ఫెర్టిలిటీ అండ్ మెటెర్నిటీ క్లినిక్ లను తనిఖీలు నిర్వహించారు. డాక్టరు ఎం.రమేష్ మాట్లాడుతూ స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చట్టం మేరకు చర్యలు ఉంటాయన్నారు. తనిఖీల్లో శావణ్ కుమార్, ఆర్టిస్ట్ కమ్ ఫొటోగ్రాఫర్ కె మునిమహేష్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎపిఎం ఖాజారహంతుల్లా

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-ఉదయగిరి
సమైక్య ఆధ్వర్యంలో ఆఫీస్ బేరర్స్ నూతన కమిటీ ఎన్నిక బుధవారం జరిగినట్లు అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకున్నారు. బుధవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో మండల సమైక్య ఆఫీస్ బేరర్స్, విఒఎలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఎం ఖాజా రహంతుల్లా మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ మండల సమైక్య ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకుంటున్నామన్నారు. అందులో భాగంగా అధ్యక్షులుగా కృష్ణంపల్లి నుండి ప్రేమకుమారి కార్యదర్శిగా ఉదయగిరి దిగువపాలెం నుండి మూడో సంఘ బంధం నుండి ఎస్.కె.మహబూబ్ జానీ, కోశాధికారిగా శకునాలపల్లి నుండి రూతమ్మను ఉపాధ్యక్షులుగా అప్పసముద్రం నుండి నిర్మలగారి సంయుక్త కార్యదర్శిగా మాసాయిపేట నుండి చాంద్‌బీబీతో నూతనంగా కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం విఒఎలతో రివ్యూ సమావేశం నిర్వహించారు. మంగళవారం నుండి ప్రారంభం చేసే ఉల్లాస్ కార్యక్రమంపై చర్చించి పలు సూచనలు చేశారు. అలాగే ముఖ్యంగా స్త్రీ నిధి వసూలు లక్ పతి దీదీ తదితర అంశాలపై చర్చించి పలు అంశాలపై అవగాహన కల్పించారు.


భోజనాన్ని పరిశీలిస్తున్న ఆర్‌డిఒ పావని

రుచికరమైన భోజనం అందించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
ప్రభుత్వం నిర్ధేశించిన మేరకు గురుకుల పాఠశాలలో మెనూను తప్పనిసరిగా పాటించాలని ఎలాంటి లోటుపాటు లేకుండా విద్యార్థులకు రుచికరమైన ఆహారం అందించాలని ఆర్‌డిఒ పి.పావని అన్నారు. బుధవారం పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఉన్న ఎపి గురుకుల పాఠశాలను ఆమె సందర్శించారు. విద్యార్థులు బ్రేక్‌ఫాస్ట్ చేస్తున్న సమయంలో ఆమె విజిట్ చేసి ఆహార పదార్థాలను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్నం మెనూ మేరకు తయారు చేస్తున్న పదార్థాలను వంటశాలలోకి వెళ్లి పరిశీలించి రుచి చూశారు. విద్యార్థులతో భోజన పదార్థాల విషయంలో ఇబ్బంది ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆమెవెంట గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కామేశ్వరీ, ఉపాధ్యాయులున్నారు.


ప్రతిజ్ఞ చేస్తున్న ఎస్‌బిఐ సిబ్బంది

చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-కావలి
దేశ ఆర్థిక రాజకీయ, సామాజిక పురోభివృద్ధికి అవినీతి ఒక ప్రధాన అవరోధమని లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని జనతాపేటలోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆవరణలో సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఆదేశాల మేరకు వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ ఎం.నరేంద్ర అధ్యక్షత వహించి మాట్లాడారు. అవినీతి నిరోధక చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకొని అవినీతి రహిత సమాజం కోసం కృషి చేయాలని కోరారు. బ్యాంక్ మేనేజర్ నరేంద్ర మాట్లాడుతూ మహాత్మా గాంధీ కలలు గన్న అవినీతి రహిత సమాజ నిర్మాణానికి పౌర సంస్థలు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ఉద్యోగులు నిరంతరం కృషి చేయడం ద్వారా ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చున్నారు. కార్యక్రమంలో బ్యాంక్ ఉద్యోగులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

8న అట్రాసిటీ నిరోధక చట్టంపై అవగాహన

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలం పొంగూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో డిజిపి ఆదేశాల మేరకు నవంబర్ 8న షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల అట్రాసిటీ నిరోధక చట్టంపై అవగాహన కార్యక్రమం ఉంటుందని ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ అనీల్ కుమార్ తెలియజేశారు. కార్యక్రమానికి ఎస్‌టి, ఎస్‌టి, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ, పిపి, ఎపిపి, ఎస్‌టి ఎస్‌సి కోర్టు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారి, డిఎస్‌పి ఎస్‌టి ఎస్‌సి ఎండిపిఒ, తహశీల్దార్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్, సబ్ ఇన్‌స్పెక్టర్, న్యాయవాదులు, స్థానిక స్కూల్ హెడ్‌మాస్టర్, కాలేజ్ ప్రిన్సిపాల్ పాల్గొంటారన్నారు. పొంగూరు, పొంగూరు కండ్రిక, కేతిగుంట పంచాయతీ ప్రజలు, నిరుద్యోగులు, విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

నిరుపయోగంగా ఎటిఎం

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండల కేంద్రమైన వరికుంటపాడులో ఉన్న కెనరా బ్యాంక్ ఎటిఎం నెలలుగా మూతబడి ఉంది. అత్యవసర సమయం, బ్యాంకు మూసి ఉన్న సమయంలో నగదు కోసం వినియోగదారులు పడరాని పాట్లు పడుతున్నారు. ఎంతో ఆశతో వివిధ గ్రామాల నుంచి రాత్రి సైతం వివిధ గ్రామాల నుంచి ఎటిఎం వద్దకు చేరుకొని నగదు కోసం చూస్తే తలుపులు మూసి ఉంటున్నాయి. నిరుత్సాహంతో 15 కిలోమీటర్లలో పామూరు 20 కిలోమీటర్ల దూరంలో దుత్తలూరు వెళ్లాల్సి వస్తుంది. పేరుకే మండల కేంద్రమైనప్పటికీ ఉండేది ఒకటే ఎటిఎం. అది కూడా తెరుసుకోకపోతే వినియోగదారుల బాధలు వర్ణనాతీతం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఎటిఎం తెరిచి వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు ఉండకుండా చూడాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



హైస్కూల్‌ను కళాశాలగా మార్చాలి

ప్రజాశక్తి-కావలి
గతంలో జిల్లా పరిషత్ మల్లికార్జున్ హైస్కూల్‌గా స్థాపించబడి, దశాబ్దాలుగా కొనసాగి, తర్వాత జిల్లా పరిషత్ బాలుర – బాలికల ఉన్నత పాఠశాలలుగా విభజించబడి కొనసాగుతున్న కావలి పాతవూరులోని జెడ్‌పిహెచ్ పాఠశాలను ప్రభుత్వ జూనియర్ కళాశాలగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు సామాజిక కార్యకర్త చాకలకొండ శారద కోరారు. గతంలో విద్యావిధానాలు మారుతూ వచ్చి, 12వ తరగతి లేక 'సెవెంత్ ఫార్మ్'గా ఆ పాఠశాలలో విద్యాబోధన జరిగిందని అంటే ఇంటర్మీడియట్ వరకు ఆ స్కూల్లో పేద బడుగు దళిత విద్యార్థులు ఆ ప్రభుత్వ పాఠశాలలో విద్యావంతులయ్యేవారని తెలిపారు. ఆ పాఠశాల దగ్గర్లోనే హరిజనవాడ, అరుంధతీయపాలెం ఉండటం వారికి విద్యావకాశాలను పెంపొందించాయని. పలువురు అగ్రవర్ణ పేద విద్యార్థులు, దిగువ మధ్య తరగతి వారు తమ పిల్లలను ఆ పాఠశాలలో చదివించేవారన్నారు. ఎస్‌ఎస్‌సి విద్యావిధానం వచ్చాక పేదలు బడుగులు పాఠశాల చదువు పదవ తరగతితో ముగించాల్సి వచ్చిందన్నారు. అదే పాఠశాలలో పలువురు ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులుగా ఎదిగారని తెలిపారు. ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిన్నటి సమీక్షా సమావేశంలో ప్రతిపాదించినట్లుగా మండలానికొక జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాస్థాయికి ఎదిగిన కావలి పట్టణంలో జెడ్‌పి హైస్కూల్లోనే ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలన్నా ఎంసెట్ వచ్చాక, విస్తృతంగా విద్యావ్యాపారం పెరిగి, ఇష్టారాజ్యంగా ప్రయివేట్, కార్పొరేట్ రంగంలో లక్షల రూపాయల ఫీజులతో జూనియర్ కళాశాలలు అపార్ట్‌మెంట్లలో వెలిశాయన్నారు. కావలి జెడ్‌పి స్కూల్ విశాలమైన క్రీడాస్థలాలు కల్గి భవన సముదాయం కలిగి ఉందన్నారు. కాబట్టి కావలి జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలోనే ప్రభుత్వ జూనియర్ కళాశాలను స్థాపించడం వల్ల పేద, బడుగు వర్గాలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఎంఎల్‌ఎ దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి ఈ విషయంపై దృష్టి పెట్టి, ప్రభుత్వ జెడ్‌పి స్కూల్ ఆవరణలోనే ప్రభుత్వ జూనియర్ కళాశాలను స్థాపించేలా, కావలిని కనకపట్నం చేయడంలో భాగంగా కృషి చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

సమస్యల పరిష్కారానికి
ఎపిఎంకు విఒఎల వినతి

ప్రజాశక్తి-అనంతసాగరం
మండలంలో పనిచేస్తున్న వెలుగు విఒఎల రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వారి సమస్యల పరిష్కారానికి సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం వెలుగు ఎపిఎంకు విఒఎల యూనియన్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విఒఎల యూనియన్ మండల కార్యదర్శి దీర్ఘ లక్ష్మీదేవి మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా దశలవారీగా తమ సమస్యల పరిష్కారం కోసం కార్యక్రమాలు నిర్వహిస్తామని అందులో భాగంగా బుధవారం ఎపిఎంకు తమ సమస్యలు గురించి వినతిపత్రం అందజేశామని, 8న ర్యాలీగా వెళ్లి తహశీల్దార్ వినతి పత్రం ఇస్తామన్నారు. విఒఎలు గ్రామాల్లో ఉండే పొదుపు మహిళలకు అనేక రకాలుగా సేవలు అందిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పథకాలను ప్రచారం చేయడంలో కీలకంగా వెలుగు విఒఎలు పని చేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం 3 సంవత్సరాల కాల పరిమితిని రద్దు చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. అలాగే తమ జీతాలను సంఘబంధం అకౌంట్‌లో వేసే విధానం మానుకొని విఒఎల అకౌంట్‌లో వేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి అస్గర్ బాషా, విఒఎల యూనియన్ నాయకులు ఎస్‌కె షాహిద, సౌభాగ్య, ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.


ఎపిఎంకు వినతిపత్రం అందజేస్తున్న విఒఎలు


మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కతారి అజయ్‌కుమార్

అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం

ప్రజాశక్తి-ఉదయగిరి
ఉదయగిరిలో 10వ తేదీన జరిగే సిపిఎం ప్రాంతీయ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు కతారి అజయ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో ఆయన మాట్లాడుతూ ప్రతి మూడేళ్లకు ఒకసారి జరిగే మహాసభలకు ఈ ప్రాంత అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేసి వాటిని సాధించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం ఉదయగిరి బండగానిపల్లి ఘాట్ రోడ్డు నిర్మాణం సీతారాం సాగర్ పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ సాధన కోసం ప్రతిఒక్కరూ కలిసి రావాలన్నారు. ఫిబ్రవరిలో జరిగే రాష్ట్ర బడ్జెట్లో వెలుగొండ అంతర్భాగమైన సీతారాంసాగర్ నిధులు కేటాయించి ప్రాజెక్టు నిర్మాణాలను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఈ ప్రాంత వలసలను అరికట్టి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఫర్దిన్ భాషా, సీతారాంపురం మండల కార్యదర్శి కోడె రమణయ్య, రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య, సిపిఎం నాయకులు ఈర్ల తిరుపతయ్య, నాగేశ్వరరావు, నాయబ్, తదితర నాయకులు పాల్గొన్నారు.


భూమిపూజ చేస్తున్న దృశ్యం

స్టేజీ నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి-అనంతసాగరం
స్థానిక ఉన్నత పాఠశాలలో స్టేజీ నిర్మాణం కోసం పాఠశాలలో పనిచేస్తున్న బయాలజీ ఉపాధ్యాయుడు మెట్టుకూరు సుబ్బారెడ్డి రూ.3లక్షల నుండి రూ.5లక్షలు తన సొంత నిధులతో భూమి పూజచేశారు. కార్యక్రమంలో ఎంఇఒ–2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్రెడ్డి లక్ష్మి ప్రసన్న, ఉన్నత పాఠశాల టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-కావలి
గెలుపే లక్ష్యంగా ఆత్మ విశ్వాసంతో క్రీడల్లో పోటీ పడాలని, గెలుపోటములు సహజమని ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల వేదికగా" స్కూల్ గేమ్స్ ఫెడరేషన్" ఆఫ్ ఆంధ్రప్రదేశ్" వారి ఆధ్వర్యంలో అండర్ 19, 68వ అంతర్ జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ గెలుపు ఓటమితో సంబంధం లేకుండా జట్టు విజయమే లక్ష్యంగా పోరాడి ఆసియా క్రీడల స్థాయిలో కబడ్డీ ఆడేలా తమను తీర్చిదిద్దుకోవాలని సూచించారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించినప్పుడే వ్యక్తికి మంచి భవిష్యత్తు ఉంటుందని అయినా తెలియజేశారు. ఇటువంటి క్రీడా పోటీలకు ఆతిథ్యం ఇచ్చిన డిబిఎస్ ఇంజనీర్ కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఎంఎల్‌సి చంద్రశేఖర్ రెడ్డిని కళాశాల యాజమాన్యం, కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను శాలువాతో సన్మానించారు. కళాశాల చైర్మన్ దామిశెట్టి శ్రీనివాస నాయుడు మాట్లాడుతూ క్రీడల్లో రాణించే వ్యక్తులకు ప్రభుత్వ ఉద్యోగుల్లో అవకాశం ఉంటుందని కబడ్డీ రాష్ట్ర క్రీడ అని ఈ ఆటకు మంచి ప్రాధాన్యత ఉందని ప్రతి జట్టు కూడా విజయ లక్ష్యం వైపు పైనించాలని పిలుపునిచ్చారు. కళాశాలలో 13 జిల్లా జట్లు ఈ కబడ్డీ పోటీల్లో పాల్గొనడం హర్షించదగ్గ విషయమని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన క్రీడాకారులు మార్చ్ ఫస్ట్, రాష్ట్ర సాంస్కృతి కార్యక్రమమైన కోలాటం కావలి విద్యార్థులతో జరుపబడి వచ్చిన అతిథులను ఎంతగానో అలరించిందన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివి రావు, టీచర్స్ ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, డి.వి.ఇ.ఒ. మధుబాబు, ఆర్‌ఐ ఒ శ్రీనివాసులు, స్టేట్ కబడ్డీ అబ్జర్వ్, గంగాధర్, జిల్లా అండర్–19 ఆర్గనైజింగ్ సెక్రెటరీ డి.శిరీష్, డిఎస్‌డిఒ రాజు, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ వై.సత్యనారాయణ, జెబి కాలేజీ ఫిజికల్ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి, జెడ్‌పిహెచ్‌ఎస్ స్కూల్ చిరంజీవి పిడి, డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాల ఫిజికల్, దాసరి శివసాగర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.


క్రీడా జ్యోతిని చూపుతున్న ఎంఎల్‌సి పర్వతరెడ్డి

ఎంఎస్‌ఎంఇ చైర్మన్‌ను కలిసిన 'అళహరి'

ప్రజాశక్తి-కావలి
విజయవాడలో ఎంఎస్‌ఎంఇ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ టి.శివశంకర్‌ను జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అళహరి సుధాకర్ బుధవారం కలిసి మాట్లాడారు. కావలి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పరంగా డెవలప్‌మెంట్‌కు సానుకూలంగా ముందుకు వచ్చిన యు.ఎస్.ఎ.కు చెందిన సాఫ్ట్‌వేర్ కంపెనీ వారి ప్రపోజల్స్, బిట్రగుంటలో నిరుపయోగంగా ఉన్న వందల ఎకరాల్లో రైల్వే పరంగా ఎలాంటి ప్రాజెక్ట్స్ పెట్టడానికి అనుకూలంగా ఉన్నాయో వాటి వివరాలు తెలియపరిచే రిపోర్ట్ అందజేశారు. పవన్‌కళ్యాణ్ ద్వారా పిఎం మోడీ, రైల్వే మినిస్టర్ దృష్టికి తీసుకెళ్లి తద్వారా కొత్త ప్రాజెక్ట్స్ పెట్టించగలిగితే బిట్రగుంట అభివృద్ధి చెంది వేలకొలది నిరుద్యోగులకు ఉపాధి అవకాశం కలుగుతుందని తెలిపారు. దానికి చైర్మన్ సానుకూలంగా స్పందించి తప్పక వాటిని పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళదామని భరోసానిచ్చారు. త్వరలో తాను ఉపముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుల వారిని కూడా కలవబోతున్నానని, తప్పక ఎంఎల్‌ఎతో కలిసి, కావలి అభివృద్ధికి తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తూ, కావలి కనకపట్నం చేసుకునే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు.




'శుభదిన్' ను నిర్వహిస్తున్న దృశ్యం

విద్యార్థులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-ఉదయగిరి
పుల్లాయపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాజులపల్లి సుబ్బారెడ్డి ఉపాధ్యాయిని ప్రశాంతికుమారి ఉపాధ్యాయులుగా ఉద్యోగంలో చేరి 14ఏళ్లు పూర్తయిన సందర్భంగా బుధవారం శుభదిన్ భోజనం కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు పండ్లు మిఠాయిలు పంచిపెట్టారు. ఇలాంటి ఉపాధ్యాయుల సేవా కార్యక్రమాలతో విద్యలోనూ పాఠశాల అభివృద్ధిలోనూ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా గ్రామంలో పాఠశాల ఉందని ఇరువురు ఉపాధ్యాయులను అభినందించారు. వీరి సేవా కార్యక్రమాలే పాఠశాల అభివృద్ధికి గ్రామంలో పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు.

డ్రైవర్ ప్రాణాలు కాపాడిన ఆర్‌ఎంపి

ప్రజాశక్తి-మర్రిపాడు
నెల్లూరు నుండి బద్వేల్ వైపు లోడుతో వెళుతున్న లారీలో డ్రైవర్‌కు డిసిపల్లి వద్ద గుండెల్లో నొప్పిగా ఆయాసంగా ఉందని మర్రిపాడు వచ్చేసరికి నొప్పి ఎక్కువ కావడంతో సెంటర్లోని వెంగంపల్లి డాక్టర్ రమణారెడ్డి వద్దకు వచ్చారు. వెంటనే అక్కడ డాక్టర్ రమణారెడ్డి ఓ ప్రభుత్వ వైద్యాధికారి సహకారంతో ఇసిజి పరీక్ష చేయించి గుండెపోటు అని నిర్ధారించారు. ప్రథమ చికిత్స చేసి ప్రయివేట్ వాహనంలో నెల్లూరు తీసుకొని వెళ్లి ప్రయివేట్ హాస్పిటల్ ఎన్‌టిఆర్ ఆరోగ్య శ్రీ ద్వారా ఉచిత వైద్యం అందించి ప్రాణాలు కాపాడారు. అందుబాటులో డాక్టర్లు లేకపోతే అతని పరిస్థితి ఇబ్బందిగా ఉండేది. అతనివెంట ఎవ్వరూ లేకపోయినా వెంట ఉండి ప్రాణాలు కాపాడినందుకు కుటుంబ సభ్యులు డాక్టర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. నటరాజ క్లినిక్ హైవే రోడ్డు పక్కనే ఉన్నందున హైవేపై వచ్చి పోయే ప్రతిఒక్కరికీ 24గంటలు అందుబాటులో ఉంటుందని తెలిపారు.

పలుచోట్ల 'పొలం పిలుస్తోంది'



ఉదయగిరిలో..

ప్రజాశక్తి-ఉదయగిరి
రైతులు వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టడంతో అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి ఆంజనేయ నాయక్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని అప్పసముద్రం కొండాయపాలెంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో రైతులు వేసిన వరి పొలాలను పరిశీలించామని అందులో ఆకు ముడత పురుగు తెల్ల తెగుళ్లు ఉన్నట్లు గుర్తించామన్నారు. వాటి నివారణకు రైతులు సులభతర పద్ధతిలో పొలంలో ఇద్దరు రైతులు అటు ఇటు గట్లుపై తాడు సహాయంతో లాగడంతో ఆశించిన తెగులు నుండి ఉపశమనం పొందవచ్చన్నారు. అనంతరం రైతు సేవా కేంద్రాలలో రైతులకు వరిలో సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు ఆశించవచ్చని వాటిపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలం పాతదేవరాయపల్లి కొత్తపల్లి రైతు సేవా కేంద్రాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కొత్తపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారిశ్రీధర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ వరిలో విత్తన శుద్ధి కిలో విత్తనానికి 10 గ్రాముల వంచన సుడోమోనాస్ ఫ్లోరిసెన్స్ కలిపి చేయాలని దానివల్ల తెగుళ్లు రాకుండా ఉండడమే కాకుండా మొక్క ఆరోగ్యంగా పెరుగుదల బలంగా ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో సూరా చంద్రశేఖర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని డిసిపల్లి, నందవరం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్.రామ్మోహన్ పాల్గొన్నారు. డిసిపల్లిలో పొగాకు నాట్లను, నందవరంలో సాగులో ఉన్న మినుము పంటను పరిశీలించారు. కార్యక్రమంలో పొదలకూరు వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త డాక్టర్ వి.సురేఖాదేవి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎఇఒ వెంకటేశ్వర్లు, విఎఎలు సుష్మ, కృష్ణవేణి, రైతులు పాల్గొన్నారు.



మర్రిపాడులో..


నీరు విడుదల చేస్తున్న అధికారులు

దువ్వూరు కాలువకు సాగునీరు విడుదల

ప్రజాశక్తి-సంగం
మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు మొదటి పంటకు దువ్వూరు కాలువకు సాగునీటిని ఇరిగేషన్ అధికారులు డిఇ పెంచలయ్య, ఎఇ వినయ్ విడుదల చేశారు. బస్టాండ్ సెంటర్ సమీపంలో ఉన్న దువ్వూరు కాలువ రెగ్యులేటర్ వద్ద దువ్వూరు కాలువకు సాగునీటిని విడుదల చేశారు. పూజలు నిర్వహించి 4వేల ఎకరాల ఆయకట్టుకు 100 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. దువ్వూరు ఆయకట్టు రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

ముమ్మరంగా టిడిపి సభ్యత్వాలు

ప్రజాశక్తి-కావలి
రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు కావలిలోని ఆయన కార్యాలయంలో బుధవారం పత్రికా విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాలేపాటి మాట్లాడుతూ 60 శాతం టిడిపి సభ్యత్వాలను పూర్తి చేసే దిశగా సభ్యత్వాలు నమోదు చేస్తున్నామని తెలియజేశారు. చంద్రబాబు ఆదేశాలను తూ.చా. తప్పకుండా పాటిస్తూ ప్రజలకు పార్టీ సభ్యత్వం పొందడం వల్ల జరిగే ప్రయోజనాలు తెలియజేస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. రోడ్లు, కాలువల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం శంఖం పూరించిందని పేర్కొన్నారు. రైతులకు పుష్కలంగా నీరు అందుబాటులో ఉందని, మరోసారి రైతు ప్రభుత్వంగా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. ఇచ్చిన మాట ప్రకారం దీపం పథకం, ఇసుక ఫ్రీ స్కీములను అమలు పరచడంలో చంద్రబాబు సక్సెస్ అయ్యారని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం నకిలీ మద్యం అమ్మి వేల కోట్లు దోచుకున్నారని, ఇప్పుడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో నాణ్యమైన మద్యం తక్కువ ధరలకు ఇస్తామని తెలియజేశారు.


మాట్లాడుతున్న సుబ్బానాయుడు

దోమల నియంత్రణకు ఫాగింగ్


ఫాగింగ్ చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

ప్రజాశక్తి-కావలి
కావలి పట్టణ పరిధిలోని 2వ వార్డ్ గాయత్రినగర్ పరిసర ప్రాంతాలలో బుధవారం ఫాగింగ్ కార్యక్రమం నిర్వహించామని మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో ప్రజలకు దోమల బెడద నియంత్రణ కోసం కావలి పురపాలక సంఘ పారిశుధ్య విభాగం వారు గాయత్రినగర్ అన్ని ప్రాంతాలలో ఫాగింగ్ చేసినట్లు తెలిపారు. ఇకపై ప్రతిరోజూ ఫాగింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ప్రకటించారు.

డ్రైవర్స్ కాలనీలో డివైఎఫ్ఐ జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు

డివైఎఫ్ఐ 26వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో డ్రైవర్స్ కాలనీలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ పంజాబ్ రాష్ట్రంలో లూదియా నగరంలో ఏర్పడినటువంటి డివైఎఫ్ఐ భారత దేశం మొత్తమ్మీద యువతీ యువకుల సమస్యల తీసుకొని విద్య వైద్యం నిరుద్యోగ సమస్యలు ప్రజా సమస్యలు కోసం నిరంతరం పోరాటం చేస్తూ డివైఎఫ్ఐ ఈరోజు కీలకంగా ఉందని తెలియజేశారు. అనంతరం జెండాను శేషయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాని వెంకటేశ్వర్లు, ఎస్కె బాషా, స్థానికులు పాల్గొన్నారు.

బీరువా బహూకరణ

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: రికార్డులు, రిజిస్టర్లు భద్రపరచడానికి బుచ్చిరెడ్డి పాలెం నగర పంచాయతీలోని పాత కాశీపాలెం విశ్రాంత ఉపాధ్యాయులు బొజ్జా వెంకట రమణయ్య మండల విద్యాశాఖ కార్యాల యానికి బుధవారం బీరువా బహూకరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు ఎం.దిలీప్ కుమార్, పి.వి. రత్నం మాట్లాడుతూ పెద్దమన సుతో బీరువాను బహూకరించిన బొజ్జా వెంకట రమణయ్య విద్యా రంగంలో కూడా విశేష కృషి చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

ఉచిత విద్యుత్ పిఎంఎస్.జి.వై ఉద్దేశం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: ఉచిత విద్యుత్ అందివ్వడమే ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన్ పథకం ఉద్దేశమని ట్రాన్స్‌కో ఎస్.ఇ విజయన్ వెల్లడించారు. బుధవారం వెలుగు కార్యా లయంలో పిఎంఎస్జి వై పథకం పై ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఎంపిడిఒ వెంకట శ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విజయన్ పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడు తూ ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన ప్రకటించిన తర్వాత ఈ పథకానికి విశేష స్పందన లభించిం దన్నారు. కార్యక్రమంలో ఇఇ సోమశేఖర్, డిప్యూటీ ఇఇ రాము, ఏఈ లు సుకుమార్, ప్రతాప్, నెడ్ క్యాప్ రాజశేఖర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బ్రాందీ షాపును తొలగించండి

ప్రజాశక్తి- వింజమూరు

పట్టణంలోని దేవత మాల సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన బ్రాందీ షాపును తొలగించాలని మహిళలు ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ నెలలోనే ఈ బ్రాందీ షాపు వద్ద ధర్నా చేయను రెండవసారి ఈ సెంటర్లో బ్రాందీ షాప్ ఉండడం వల్ల స్కూలు పిల్లలకు మహిళలకు దేవాలయానికి వెళ్లే భక్తులకు అందరికీ అన్ని రకాలుగా ఇబ్బంద లు జరుగుతున్నాయని ఈ బ్రాందీ షాపు వద్ద బహిరంగంగానే మద్యం సేవిస్తూ రోడ్డుకు అడ్డంగా పడిపోతున్నారని రెండు రోజులు ముందుగా ఈ దేవత మాల సెంటర్ నందు బెల్ట్ షాపుల పైన కూడా పోలీసులు తనిఖీల నిర్వహించి వారికి గట్టిగా వార్నింగ్ ఇవ్వడం కూడా జరిగినది అయినా కూడా బ్రాందీ షాప్ దగ్గరలోని చుట్టుపక్కల అన్ని షాపులలో బెల్ట్ షాపులు నెరవేస్తున్నారని వీటి వలన కూడా మహిళలు స్కూల్ పిల్లలు దేవాలయానికి వెళ్లే భక్తులకు చాలా ఇబ్బందిగా ఉన్నదని కావున సంబంధిత ఎక్సైజ్ అధికారులు వెంటనే స్పందించి ఇక్కడ ఉన్న బ్రాందీ షాపును తొల తొలగించాలని మహిళలందరూ డిమాండ్ చేసినారు ఇంతలో లోకల్ పోలీసులు జోక్యం చేసుకొని మీరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని అంత అనంతరం వారందరూ కలిసి ఇంజమూరు పోలీస్ స్టేషన్ కెళ్ళి ఫిర్యాదు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో మహిళా మణులు ప్రజలు పాల్గొన్నారు.

8న చలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-నెల్లూరు



రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని నవంబర్ 8 వ తేదీ చలో కలెక్టరేట్ విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మెండా శ్రీహర్ష పిలుపు నిచ్చారు. బుధవారం నగరంలోని కెఏసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 8వ తేదీన నిర్వహించ తలపెట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ ముద్రించిన కరపత్రావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మెండా.శ్రీహర్ష మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు ఎదుర్కొంటున్న గత ప్రభుత్వం విద్యా దీవెన, వసతి దీవెన నిధులు రూ.3480/- కోట్ల విద్యార్థులను విద్యకు దూరం చేసే విధంగా తయారైందన్నారు. ఏ ప్రభుత్వమైన బకాయిలు ఉంచితే నూతన ప్రభుత్వం వాటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జీవో నెంబర్ 77ను రద్దుచేసి ప్రయివేట్ ఎయిడెడ్ విద్యాసంస్థల్లో పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవా లన్నారు. ఈ జీఓ నెంబర్ ను రద్దు చేసి విద్యార్థులకు ఉన్నత విద్యను అవకాశాలు పెంచాలని, అదేవిధంగా డిగ్రీ హానర్స్ విధానాన్ని రద్దు చేయాలని, విద్యార్థులకు కోర్స్ ఎంపిక చేసే హక్కును కాల రాస్తుం దని,పరీక్ష విధానం అంతా గందరగోళం ఏర్పడుతుందన్నారు. ఇంటర్ విద్యార్థులకి మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని ఈ విధంగా కాలేజీలలో హాజరుతో పాటు సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వాలు మారుతున్న హాస్టల్ పరిస్థితి రోజురోజుకి దిగజారుతుంది కాబట్టి వెంటనే సొంత భవనాలు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న 3220 లో లెక్చరర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారానికై నవంబర్ 8 వ తేదీ జరిగే చలో కలెక్టర్ ను జయప్రదం చేయాలని కోరారు కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వెన్ను.నరేంద్ర,ఉపాధ్యక్షులు చరణ్ నాయకులు జీవన్ పవన్ విష్ణు విద్యార్థులు పాల్గొన్నారు.

కోడూరులో పొలం పిలుస్తోంది..



బుచ్చిరెడ్డిపాలెంలో మాట్లాడుతున్న అధికారి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

విత్తనాన్ని శుద్ధి చేయటం వలన ఎక్కువ విత్తనాలు మొలకెత్తడమే కా కుండా విత్తనాలను ఎక్కువ కాలం నిల్వ చేసుకోవచ్చని జిల్లా వ్యవసా యాధికారి పి. సత్యవాణి తెలిపారు. మండలంలోని కోడూరు బిట్ - 1,2 గ్రామాలలో బు ధవారం పొలం పిలుస్తోంది కార్యక్ర మాలు జరిగాయి. ఎంఎఒ వివి శిరీ ష రాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సత్యవాణి పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ విత్తన శుద్ధి చేయడం ద్వా రా భూమిలో, విత్తనాలలో ఉండే, సూక్ష్మ క్రిముల నుంచి, మొలకెత్తే వి త్తనాలను, చిరు మొక్కలను కా పాడుతుందన్నారు. అంతేకాకుండా ఒకే రీతిలో మొలకలు వచ్చి, ఎదుగు తాయని చెప్పారు. ప్రతికూల పరిస్థితులలో కూడా (గాలిలో తేమ శాతం తక్కువగా / ఎక్కువగా వు న్నప్పుడు) కూడా పంట ఒకే తీరు లో ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో విపిఏలు దయానా శి, మత్స్యశాఖ వి ఎఫ్. ఏ సుప్రియ, రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

రబీ వరి సాగులో రైతులు కాలానుగుణ వరి వంగడాలపై దృష్టి సారించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి సురేంద్ర రెడ్డి కోరారు. మండలంలోని రామచంద్ర పురం, ఇసకపాలెం గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజన్లో వేసుకోవాల్సిన వరి రకాలను వాటి కాల పరిమితులను గురించి వివరించారు. దీర్ఘకాలిక వరి రకాలను అక్టోబర్ 15 నుంచి నవంబర్ 15 వ తేది వరకు, స్వల్పకాలిక రకాలను నవంబర్ 15 నుంచి డిసెంబర్ 15 తేదీ వరకు వేసుకోవచ్చునని తెలిపారు. రైతులు వరి నాట్లు వేసుకునేటప్పుడు నారు కొనలను తుంచి నాటడం వల్ల పురుగుల, తెగుళ్ల ఉధృతిని చాలా వరకు తగ్గించుకోవ చ్చునన్నారు. కార్యక్రమంలో విపిఏ ఎం. మీరయ్య, శ్రీలత, సిహెచ్ సుగుణ, రైతులు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక ఆక్రమణ

ప్రజాశక్తి-వీడవలూరు: మండల పరిధిలోని ఊటుకూరు పంచాయతీలో ముస్లిముల శ్మశాన వాటికను ఆక్రమించి కట్టడాలు జరుగుతున్నా యని ముస్లిం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు ముస్లిములు చనిపోతే ఆ స్థలంలో ఖర్మకాండలు చేసుకునేం దుకు అవకాశం లేకుండా నిర్మాణాలు సాగిస్తున్నా రన్నారు. అధికారులు స్పందించి ముస్లిముల శ్మశాన వాటికను సర్వే చేయించి హద్దులు నాటాలని కోరారు.

అటకెక్కిన అభివృద్ధి..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

పంచాయతీ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాల్సిన కార్యదర్శి పత్తాలేక పోవడంతో అటకెక్కిన ఉదంతమిది. వివరాల్లోకి వెళితే.... తోటపల్లిగూడూరు మండలం మండపం పంచాయతీ కార్యదర్శి గత 40 రోజుల నుంచి పత్తా లేకుండా పోయారు. సాధారణ బదిలీల నేపధ్యం లోమం డపం పంచాయతీ కార్యదర్శిగా పవన్ నియమితుల య్యారు. బదిలీల ప్రక్రియ జరిగి ఇక్కడకు బదిలీ అయినప్పటి నుంచి ఇప్పటి వరకు కార్యదర్శి గ్రామంలో అడుగు పెట్టక పోవడం విడ్డూరం. గ్రామస్థాయిలో అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయపరిచి, సమగ్ర సమాచా రం సేకరించి, ప్రజాప్రతినిధులకు అందజేయ డానికి, ప్రజలకూ, ప్రభుత్వానికీ మధ్య వారధిగా ఒక ప్రభుత్వ ఉద్యో గి ఉండాల్సిన అవసరాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీకి ఒక పంచాయతీ కార్యదర్శి పదవిని కేటాయించింది. ముఖ్యంగా గ్రామ స ర్పంచ్ ఆదేశాల మేరకు విధులు నిర్వహించాల్సిన కార్య దర్శి ఇప్పటి వరకు సర్పంచ్ ను కలవకపోవడాన్ని గమ నిస్తే విధి నిర్వహణ లో ఆయన నిర్లక్ష్య వైఖరి ఏమిటో అర్థం చేసుకోవచ్చు. సర్పంచ్ సారథ్యంలో పంచాయతీ ని సమావేశ పరచాలి. తాను విధుల్లో చేరినప్ప టి నుంచి గ్రామ పంచాయితీ సమావేశాలు, ఇతర కమి టీ సమావేశాలను ఈ కార్యదర్శి నిర్వహించక పోవడం గమనార్హం. కార్యదర్శి గ్రామ పంచాయితీ, కమిటీల తీ ర్మానాలను అమలు చేయాలి. అయితే ఈ కార్యదర్శి ఈ 40 రోజుల్లో ఒక్క సమావేశాన్ని నిర్వహించక పోవ డం విచారకరం. మరి ముఖ్యంగా పంచాయితీ పన్ను ల ను సక్రమంగా నూటికి నూరుపాళ్ళ వసూలు చేయాలి. ప్రభుత్వం తరపున పన్నులు వసూలు చేయాలి. అయి తే ఈ కార్యదర్శి ఒక్క రూపాయి పన్ను వసూలు చేసిన దా ఖలాలు లేవు. దేశానికి పట్టు కొమ్మలైన గ్రామాభి వృద్ధి లో కీలక పాత్ర పోషించాల్సిన కార్యదర్శి అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి కారణంగా అభివృద్ధి అట కెక్కింది. ఈ నే పధ్యంలో సంబంధిత శాఖ ఉన్నతాధికారులు జోక్యం చే సుకుని విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని మండపం పంచా యతీ ప్రజలు కోరుతున్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ సోమిరెడ్డి

వైభవంగా ధ్వజ స్తంభం పునఃప్రతిష్ఠ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: నూతన ధ్వజ స్తంభం పున: ప్రతిష్టాపన మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. వివరాలమేరకు.. మండలంలోని ఇసకపాలెం పంచాయతీ ఖరేశ్వర పురంలో వెలసిన శ్రీ ఖరేశ్వర స్వా మి శివాలయంలో బుధవారం వేద పండితుల మంత్రోత్సవాల మధ్య ధ్వజ స్తంభం ప్రతిష్ఠ జరిగింది. ఈ మహోత్సవానికి సర్వేపల్లి నియోజ కవర్గం శాసన సభ్యులు, మాజీ మం త్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హా జరై ప్రత్యేక పూజలు నిర్వహించా రు. కార్తీక మాసం పురస్కరించుకొ ని ప్రముఖ పారిశ్రామికవేత్త, దాత ఆనం మహేష్ రెడ్డి కుటుంబ సభ్యుల సహకారంతో ఆలయంలో నూతన ధ్వజస్తంభం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సన్నారెడ్డి సురే ష్ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, మండల పార్టీ కార్యదర్శి ముత్యాల శ్రీనివాసులు, టిడిపి నేతలు మన్నెం జితేంద్ర, శంకర్ రెడ్డి, సంజిత్ రెడ్డి, తెలుగుదేశం నేతలు, తదితరులు పాల్గొన్నారు.

టిటిడి బోర్డు మెంబర్‌గా ప్రశాంతి రెడ్డి ఎంపికపై హర్షం

ప్రజాశక్తి-విడవలూరు: నియోజకవర్గ శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్‌గా నియమించినందుకు విడవలూరు తెలుగుదేశం పార్టీ నాయకుడు చముకుల శ్రీనివాసులు యాదవ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం టపాసులు కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవే లక్ష్యంగా ఎంచుకున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కి ఆ దేవదేవుడు కి సేవ చేసుకునే భాగ్యం కలగడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తూ సంక్షేమ పథకాలను ఎమ్మెల్యేగా గెలిచిన కొన్ని రోజుల్లోనే పార్టీలకు అతీతంగా ప్రజలకు అందిస్తూ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు అందుకుంటున్న మహా నాయకురాలని కొనియాడారు.



శంకుస్థాపన కార్యక్రమంలో ఎంఎల్ఎ

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-నెల్లూరు: రూరల్ నియోజకవర్గం పరిధిలోని 30 డివిజన్ నక్కా గోపాల్ నగర్ లో రూ.35 లక్షల వ్యయంతో రోడ్లు , పైప్ లైన్ నిర్మాణ పనులకు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి బుధవారం శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గత వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమాలకు ఏమాత్రమూ నిధులు విడుదల చేయలేదన్నారు. రాబోయే రోజుల్లో రూరల్ నియోజకవర్గ పరిధిలోని26 డివిజన్ల లో ఒక్కో డివిజన్ కు అభివృద్ధి పనులకు కోటి రూపాయలు నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. తన నియోజకవర్గ పరిధిలో టిడిపి కార్యకర్తలు, నాయకులు ఎక్కడా కూడా రాజకీయ వివాదాలకు కక్ష సాధింపు చర్యలకు పాల్పడవద్దు అభివృద్ధి కార్యక్రమాలు , సంక్షేమ పథకాలు సామాన్యులకు అందే విధంగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మన్నేమల్లి రఘు, డివిజన్ ఇన్‌ఛార్జి ఆషిక్ అలీ ఖాన్, డివిజన్ అధ్యక్షుడు మన్నెమాల శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపిసి చైర్మన్ కూకటి హరిబాబు యాదవ్, టీడీపి నాయకులు అత్తివరపు యానాదయ్య, ఓబుల్ రాజు, బత్తల కృష్ణ, పల్లాటి మస్తాన్ నాయుడు, ఖాదర్ బాషా, కరీముల్లా పాల్గొన్నారు.